క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన దాసన్న



ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఇచ్ఛాపురం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.

అల్లూరికి ఘన నివాళి



అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆదివాసీ నాయకులు

సారవకోట: విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు వందో వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు ఆదివాసీలు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆదివాసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు .. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి పాత్రను వివరించారు. ఆయనతో పాటు పడాల మాధవయ్య, తోట ఉదయ్‌భాస్కర్, దప్పు రాజు, సూర్యనారాయణ, కొంకాడ మన్మథరావు ఉన్నారు.

ఇంటింటికీ మేనిఫెస్టో




వీఎన్ పురంలో ఇంటింటికీ మేనిఫెస్టో పంపిణీ చేస్తున్న సర్పంచ్ పుట్టా ఆదిలక్ష్మి

నరసన్నపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను కార్యకర్తలు, నాయకులు, మాజీ వలంటీర్లు ఇంటింటికీ తీసుకెళ్తున్నారు. మండలంలోని పలు గ్రా మాల్లో మంగళవారం కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనిఫె స్టో గురించి ప్రజలకు వివరిస్తున్నారు. అలా గే చంద్రబాబు హామీ లు బూటకమని.. వాటిని నమ్మవద్దని కోరుతున్నారు. నరసన్నపేట మండలంలో చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు ధైర్యంగా చెబుతున్నారని వీఎన్ పురం సర్పంచ్ పుట్టా ఆదిలక్ష్మి, మేజరు పంచాయతీ వార్డు సభ్యులు ఇప్పిలి నీలంరాజు తెలిపారు.

తీరిన కష్టం

నిర్మాణం పూర్తయిన కొమనాపల్లి వంతెన



- నెరవేరిన హామీ
- వంశధార నదిపై వంతెన నిర్మాణం
- 10 మండలాల ప్రజలకు ఉపయోగం



కొమనాపల్లి వద్ద వంశధార ఉధృతి (ఫైల్)

జలుమూరు:

వంశధార నదికి వరద వస్తే వందలాది గ్రామాల ప్రజలు వణికిపోయేవారు. నెలల తరబడి బాహ్య ప్రపంచంతో సత్సంబంధాలు తెగిపోయేవి. ఈ పరిస్థితికి ముగింపు దొరికింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన పాదయా త్ర సందర్భంగా వంశధార నదిపై కొమనాపల్లి వద్ద వంతెనను నిర్మిస్తామని ఇచ్చిన హామీని ఆయన తనయుడు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చారు. 2004లో పాదయాత్రగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ ప్రాంతానికి వచ్చారు. అప్పటి కాంగ్రెస్ నాయకులు ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్‌లు కొమనాపల్లి వంతెన కోసం స్థానిక నాయకుల తో కలిసి వినతి ప్రతం అందించారు. 2005లో అధికారంలోకి వచ్చిన తరువాత వంతెన నిర్మాణం కోసం సాంకేతిక అనుమతులు ఇచ్చారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ చొరవతో అప్పట్లో రూ.48.60 కోట్లు మంజూరు చేశారు. 2012లో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం వంతెన నిర్మాణాన్ని పట్టించుకోలేదు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి హోదాలో ధర్మాన కృష్ణదాస్ వంతెన కోసం ప్రత్యేక దృష్టిసారించారు. ఢిల్లీస్థాయిలో అనుమతులు తెచ్చారు. నవంబర్ 2022 నాటికి వంతెన పనులు పూర్తి చేయించి వినియోగంలోకి తెచ్చారు. దీంతో ఇటు జలుమూరు, సారవకోట, పోలాకి, నరసన్నపేట, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి అటు సరుబుజ్జిలి, ఎల్ఎన్‌పేట, అమదాలవలస, కొత్తూరు, హిరమండలం మండలాల ప్రజలు వంతెన నిర్మాణంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న వంతెన సమస్యను పరిష్కరించిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

సంతృప్తినిచ్చింది



జలుమూరు మండలం కొమనాపల్లి వద్ద వంశధర నదిపై రూ.48.69 కోట్లుతో నిర్మాణం జరిగిన వంతెన తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరగడం ఎంతో సంతృప్తినిస్తోంది. ఒక్క నరసన్నపేట నియోజకవర్గం వాసులకే కాకుండా ఆమదాలవలస, టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగం పడుతోంది. వంతెన వల్ల వ్యవసాయ ఉత్పత్తులను రైతులు మార్కెట్‌కు రవాణా చేసేందుకు అలాగే శ్రీకాకుళం, పాలకొండ ఆస్పత్రులకు వెళ్లేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. ఇది నిజంగా ఒక స్వప్నం నిజమైన వేళ. జగనన్నకు మనమంతా రుణపడి ఉండాలి.

–ధర్మాన కృష్ణదాస్, వైఎస్సార్‌సీపీ నరసన్నపేట ఎమ్మెల్యే

కూటమికి బుద్ధి చెప్పండి

- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సీఎం జగన్‌కు మద్దతివ్వండి
- ఎన్నికల ప్రచారంలో పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి: అయోధ్యపురంలో ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న పేరాడ తిలక్, దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: ప్రజల్ని హింసించి దోపిడీ చేయడానికి జత కట్టిన కూటమి పార్టీల కోటలను బద్దలు కొట్టాలని శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అయోధ్యపురం, కంట్రగడ, సుఖదేవ్‌పేట, సోమయ్యవలస, నంబాళపేట, పితాపురం, మోదుగువలస, బన్నువాడ, చొంపాపురం, ఎస్ఆర్‌కే పురం, చిన్నరోకళ్లపల్లి, దీపావళి, ధర్మనీలాపురం, తొలుసూరుపల్లి, భగవాన్‌పురం, అక్కవరం, చల్లపేట, కె.కొత్తూరు, చాకిపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలకు ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలు అందజేశారని, ఇటువంటి పాలన టీడీపీలో ఎక్కడైనా చూశామా అని ప్రశ్నించారు. టెక్కలి నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో అచ్చెన్నాయుడు, టీడీపీ కార్యకర్తలు గ్రామాలకు వచ్చి ప్రజల బాగోగులు చూశారా అని నిలదీశారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ మాట్లాడుతూ.. ప్రజలకు అందుతు న్న సంక్షేమ పథకాలకు అడ్డుతగిలే విధంగా చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు తన అనుచరుడు.. ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డతో కలిసి ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించారన్నారు. ప్రచారంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, పార్టీ మండల అధ్యక్షుడు కె.అజయ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్యం, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఏపీఈడబ్ల్యూఐడీసీ డైరెక్టర్ యు.విశ్వనాథం, టెక్కలి సర్పంచ్ జి.సుజాత, నాయకులు డి.కృష్ణ, పి.చంటి, బి.తులసీరావు, ఎన్.సాబతో, పి.హేమలత, వి.శ్రీధర్‌రెడ్డి, ఆర్.మురళీరెడ్డి, జి.తేజా, హెచ్.వెంకటేశ్వరావు, బి.రాజు, బి.గోవింద్, ఎన్.గణపతిరావు, పి.మోహన్, పి.సోమేష్, కాంతారావు, బి.రామకృష్ణ, బి.కూర్మారావు, బి.డిల్లేశ్వర్రావు, పాల్గుణరావు, కృష్ణారావు, రమణబాబు, బి.విశ్వనాథం, బి.మల్లేశ్వర్రావు, బి.లక్ష్మీపతి, ఎస్.ధర్మారావు, బి.రాజేష్, బి.కార్తీక్, జి.భాను, ధనుంజయ్, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు పాల్గొన్నారు.



పోలాకి: మెట్టపేట ప్రచారంలో పాల్గొన్న ధర్మాన పద్మప్రియ

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

పోలాకి: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరుతూ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. పల్లిపేట, మెట్టపేట, చితపానపేట గ్రామాల్లో పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు, పార్టీ మహిళా విభాగం నాయకురాలు ధర్మాన శ్రావణి, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వండి



నందిగాం ఎస్సీ వీధిలో ప్రచారం చేస్తున్న భార్గవి

నందిగాం: ప్రజలకు మంచిచేసిన ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ భార్య, నందిగాం జెడ్పీటీసీ సభ్యురాలు పేరాడ భార్గవి కోరారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నందిగాం సర్పంచ్ జద్యాడ రమణమ్మతో కలిసి నందిగాంలోని ఎస్సీ వీధి, కాలనీ, దిగువ బీసీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, కురమాన బాలకృష్ణారావు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, ప్రగడ ప్రభాకరరావు, ప్రగడ సింహాచలం, బులక రవి, పిన్నింటి శ్రీధర్, సీమల లక్ష్మీనారాయణ, ఉత్తంకుమార్, జద్యాడ వెంకటరావు, లోళ్ల అప్పారావు, బలిడే భాస్కరరావు ఉన్నారు.

విస్తృతంగా ప్రచారం

కోటబొమ్మాళి: గత ఐదేళ్లుగా మంచిచేసిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలకాలని నాయకులు కోరారు. కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ సర్పంచ్ కాల్ల సంజీవరావు కోరారు. కోటబొమ్మాళిలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశా రు. నాయకలు పొట్నూరు బుజ్జి, బోయిన కృష్ణారావు, డబ్బీరు ప్రదీప్, యిర్రి చిరంజీవి ఉన్నారు.

సంక్షేమ పథకాలపై చంద్రబాబు కుట్ర

- వైఎస్సార్‌సీపీ టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్



మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలపై చంద్రబాబు పెద్ద ఎత్తున కుట్రలు చేశారని, ఎన్నికల కోడ్‌కు సంబంధం లేని వైఎస్సార్ చేయూత, విద్యా దీవెన, ఇన్‌పుట్ సబ్సిడీ పథకాలు పేదలకు అందకుండా ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారని టెక్కలి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ మండిపడ్డారు. టెక్కలిలో విలేకరులతో మంగళవారం మాట్లాడారు. చంద్రబాబు అనుచరుడు, ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ నిమ్మగడ్డతో కలిసి ఇప్పటికే వలంటీర్ వ్యవస్థపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి ఇంటింటా అందుతున్న పింఛన్ పథకాలకు అడ్డుపడ్డారని గుర్తుచేశారు. దీంతో రెండు నెలల నుంచి పింఛన్ కోసం లబ్ధిదారులు ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ఎన్నికల కోడ్‌తో సంబంధం లేని వైఎస్సార్ చేయూత, ఇన్‌పుట్ సబ్సిడీ, జగనన్న విద్యా దీవెన పథకాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటీ 30 లక్షల మంది లబ్ధిదారులకు సుమారు పది వేల కోట్ల రూపాయలు అందకుండా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణాలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ పాత సంక్షేమ పథకాలకు ఎక్కడా అడ్డు పడలేదన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చంద్రబాబు చేస్తున్న కుట్రలకు ఎన్నికల కమిషన్ తప్పుదారి పడుతోందన్నారు. అధికారంలో లేకపోయినా ప్రజల్ని నానా విధాలుగా హింసలకు గురి చేస్తున్న చంద్రబాబుకు పొరపాటున అధికారం ఇస్తే, ప్రజల్ని మరింత పీడిస్తారని దువ్వాడ దుయ్యబట్టారు. చంద్రబాబు అండ్ కో చేస్తున్న తప్పుడు ఫిర్యాదులకు ఎన్నికల కమిషన్ తప్పుదారి పట్టకుండా రాజ్యంగా బద్ధంగా ఆలోచన చేయాలన్నారు. పేద ప్రజల సంక్షేమ పథకాలకు అడుగడుగునా అడ్డుతగులుతూ రాక్షసానందం పొందుతున్న చంద్రబాబును ఈ ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీలోకి మాజీ సర్పంచ్



గురుమూర్తికి పార్టీ కండువా వేస్తున్న నాయకులు

సంతబొమ్మాళి: జగన్నాథపురం మాజీ సర్పంచ్ గంట గురుమూర్తి తన అనుచరులతో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి మంగళవారం చేరారు.గురుమూర్తిని పీఏసీఎస్ అధ్యక్షుడు కెళ్లి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ జోగి రామయ్య కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, లండ రామారావు, ఎన్ని మన్మథరావు, కొమర రామారావు ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఉద్యోగులు

- నాల్గవ రోజు పోస్టల్ బ్యాలెట్‌లో 165 మంది ఓటు హక్కు వినియోగం



టెక్కలి: పోలింగ్ కేంద్రానికి చివరి నిమిషంలో వచ్చి వెనుదిరుగుతున్న ఉద్యోగులు

టెక్కలి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధుల్లో ఉండే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ విధానంలో తమ ఓటుహక్కు వినియోగించుకుంటున్నారు. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో నాలుగో రోజైన మంగళవారం 165 మంది ఉద్యోగులు ఓటు వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ పర్యవేక్షణలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగింది. కాగా చాలామంది ఉద్యోగులు సమయం ముగిసిన తరువాత రావడంతో వారు ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు.

నరసన్నపేటలో 150 మంది..

నరసన్నపేట: నరసన్నపేటలోని డిగ్రీ కళాశాల కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొనసాగుతోంది. మంగళవారం 150 మంది ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని సంబంధిత అధికారులు తెలిపారు.

అధికారం కోసం కూటమి అడ్డదారులు: ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: ప్రజలను మరోసారి మోసం చేసేందుకే చంద్రబాబు కూటమితో జతకట్టి అబద్ధపు హామీలు ఇస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వీటిని విజ్ఞులైన ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. చిన్నదూగాం, రామినాయుడుపేట తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను అమలు చేసి సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే చేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు ఇస్తున్న అమలు కాని హామీలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఎంపీపీ వాన గోపి, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, రాజప్పల నాయుడు, స్థానిక నాయకులు రావాడ హిమవంత్, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి విఠలరావు, పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు దామ మన్మథరావు ఉన్నారు.

క్లుప్తంగా

ఆదర్శనీయుడు అల్లూరి సీతారామరాజు


అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కంచిలి: స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడని వక్తలు అన్నారు. మండలంలోని బూరగాం గ్రామంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అల్లూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొట్టా శ్రీరాములు, మాజీ సర్పంచ్ మడ్డు సర్వేశ్వరరావు, గణిత ఉపాధ్యాయుడు మడ్డు తిరుపతిరావు, పిల్లల లింగరాజు, బద్రి లోకనాథం, బడియా గాంధీ, డొక్కరి రామారావు, బొట్టా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మందసలో శ్రీదేవి ప్రచారం


జీడి పరిశ్రమలో పిక్కలు కట్ చేస్తున్న సీదిరి శ్రీదేవి

కాశీబుగ్గ: మందస మండలంలోని సాబకోట, బుడంబో, బల్లిసాయి, సింగుపురం, చిన్నరం గోమట్ట గ్రామాల్లో మంత్రి సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధిని ఆమె తెలియజేస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సాబకోటలో ఒక ఇంట్లో భోజనం చేసి జీడి కార్మికులతో కలిసి పనిచేశారు.

'విశ్వసనీయతకే ఓటు వేయండి'


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న నర్తు నరేంద్ర యాదవ్

ఇచ్ఛాపురం రూరల్: విశ్వసనీయతకే మన ఓటు వేయాలని, ప్రజలను మోసగించే టీడీపీ మాయలో పడవద్దని పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్ సూచించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ధర్మపురం పంచాయతీలో ఉపాధిహామీ పథకం కూలీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎంపీగా పేరాడ తిలక్, ఎమ్మెల్యేగా పిరియా విజయలను అత్యధిగా ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ నాయకుడు తాడాల లచ్చయ్య మృతి


తాడాల లచ్చయ్య (ఫైల్)

కాశీబుగ్గ: మందస మండలం భేతాళపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తాడాల లచ్చయ్య సోమవారం రాత్రి మరణించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మరణించడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు దిగ్భ్రాంతి చెందారు. మంగళవారం జరిగిన అంత్యక్రియల్లో మందస మండలంతో పాటు పలాస నియోజకవర్గం మొత్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

50 మద్యం బాటిళ్లు స్వాధీనం

వజ్రపుకొత్తూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ డి.గంగాధరం ఆదేశాల మేరకు పలాస ఎస్‌ఈబీ స్టేషన్ సీఐ ఎంఆర్‌పీ అప్పారావు అధ్వర్యంలో మంగళవారం పలు గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పల్లిసారథి గ్రామానికి చెందిన అర్జి షణ్ముఖరావు అక్రమంగా దాచిన 50 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని, అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఆయనతో పాటు ఎస్‌ఐ పీపీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మందసలో మంత్రి సీదిరి ప్రచారం నేడు

కాశీబుగ్గ: మందస మండలంలో పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఎన్నికల ప్రచారాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదలైంది. ఉదయం 9 గంటలకు భైరిసారంగపురం పంచాయతీ, 11 గంటలకు బాలిగాం పంచాయతీ, మధ్యాహ్నం సాయంత్రం 4 గంటలకు హరిపురం పంచాయతీ, సాయంత్రం 6.30 గంటలకు మందస పట్టణంలో ప్రచారం జరుగుతుందని వెల్లడించారు.

ఇచ్ఛాపురంలో జనసునామీ

ఆ సభ.. ఇచ్ఛాపురం గుండెలో శాశ్వత స్థానం పొందింది. ఆ ప్రసంగం.. విపక్షాల వెన్నులో వణుకు పుట్టించింది. ఆ నినాదం.. వేల మంది అభిమానుల గళమై ప్రతిధ్వనించింది. 'మేమంతా సిద్ధం' అంటూ సీఎం వైఎస్ జగన్ నిర్వహించిన బహిరంగ సభతో ఇచ్ఛాపురం దద్దరిల్లింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీ శ్రేణులకు వేయి ఏనుగుల బలాన్నిచ్చింది. వైఎస్ జగన్ రాకతో ఇచ్ఛాపురంలో అభిమాన తరంగం పోటెత్తింది. రానున్న విజయానికి సంకేతంలా కనిపించింది.

- జన సంద్రంగా మారిన ఇచ్ఛాపురం పట్టణం
- జై.. జగన్ నినాదాలతో దద్దరిల్లిన సభా ప్రాంగణం


బహిరంగ సభ ప్రాంగణంలో ఒక భాగం


ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

కంచిలి/ఇచ్ఛాపురం/రూరల్/కంచిలి/సోంపేట: జననేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో ఇచ్ఛాపురం పట్టణం జన సంద్రంగా మారింది. అభిమాన నేతను చూసేందుకు, రానున్న ఎన్నికల్లో తమ మద్దతు తెలిపేందుకు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి తరలి వచ్చిన అభిమానులతో సభా ప్రాంగణం కిక్కిరిసింది.

జనమే.. జగన్

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇచ్ఛాపురం పట్టణం జనాభాతో కిక్కిరిసిపోయింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాది మంది ప్రజలు సీఎం జగన్ ప్రసంగాన్ని వినేందుకు తరలివచ్చారు. నియోజకవర్గంలోని ఇచ్ఛాపురం మున్సిపాలిటీతో పాటు ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సభాస్థలికి చేరుకున్నారు. వైఎస్సార్‌సీపీ పాటలకు ఉరకలెత్తిన ఉత్సాహంతో డాన్సులు చేశారు. ముఖ్యంగా యువత, మహిళలు స్టెప్పులతో అదరగొట్టారు. వాతావరణం కూడా అనుకూలించడంతో ప్రజలు కదలకుండా నేతల ప్రసంగాలు విన్నారు.

సీఎం ప్రసంగానికి అపూర్వ స్పందన

సీఎం జగన్ చేసిన సుదీర్ఘ ప్రసంగానికి నియోజకవర్గ ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. స్పీచ్ ప్రారంభమైనప్పటి నుంచి చివరిదాకా ప్రసంగించిన అంశాలను ఆకలింపు చేసుకొని, ఆయన వేసిన ప్రశ్నలకు స్పందిస్తూ ప్రజలు ఉత్సాహం కనబర్చారు.

మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి

అభ్యర్థులను పరిచయం చేస్తూ ఇచ్ఛాపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిరియా విజయ అత్యంత సమర్థురాలని తెలియజేశారు. ఆమెను మీ ఇంటి బిడ్డగా గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా పిరియా విజయను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లా), ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, పైల దేవదాస్‌రెడ్డి, డాక్టర్ నిమ్మన దాస్, కవిటి మండల నేత కడియా ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మన్లు లాభాల స్వర్ణమణి, ఉలాల భారతి దివ్య తదితరులు పాల్గొన్నారు.


హెలీప్యాడ్ వద్ద సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న పిరియా విజయ, నర్తు రామారావు, పిరియా సాయిరాజ్, సాడి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, నర్తు నరేంద్ర యాదవ్


సీఎం జగన్ చిత్రపటంతో సందడి

ముమ్మరంగా ప్రచారం..!


ఇచ్ఛాపురం రూరల్: వర్షంలో సైతం మండపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో జోరుగా ఎన్నికల ప్రచారాలు సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మేలును తెలియజేస్తున్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు. – సాక్షి నెట్‌వర్క్


కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 9 వార్డులో...


పలాస: చిన్నగురుదాసుపురంలో ప్రచారం

శివాజీ మొద్దు నిద్ర శివారుకు శాపం

- మంత్రి సీదిరి అప్పలరాజు ధ్వజం
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం


అభివాదం చేస్తున్న రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు


నగరంపల్లిలో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: పలాస నియోజకవర్గానికి గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన గౌతు శివాజీ మొద్దు నిద్రే, వంశధార శివారు భూముల రైతులకు శాపంగా మారిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. మండలంలోని నగరంపల్లి, శివరంపల్లి, పెదబాడాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చెన్నాయుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని వంశధార కాలువలో అనాధికారికంగా లిప్టులు ఏర్పాటు చేసి వంశధార శివారు ప్రాంత రైతులకు నీరు అందకుండా చేస్తుంటే, అనాడు శివాజీ నిర్లక్ష్యం వహించి నేడు అధికారం కోసం మరలా రైతులపై మొసలి కన్నీరు కార్చుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులపై చిత్తశుద్ధితో ఉందని, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలియజేశారు. రైతులు ఏడాదికి రెండుసార్లు పంటలను సాగు చేసేందుకు నీరు అందిస్తామని, దీనికోసం భారీ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి 5 ఏళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామని తెలియజేశారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అందువలన రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు బమ్మిడి రాజ్యలక్ష్మి, దువ్వాడ పద్మావతి, బమ్మిడి మోహన్‌రావు, పీత మోహన్‌రావు, కొర్రాయి గిరిబాబు, కొర్రాయి గోపీ, తమ్మినాన శ్రావణి, శాంతారావు, మరడ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

జీడికి జీవం..!

- వైఎస్సార్ హయాంలో అభివృద్ధికి అడుగులు
- గత ఐదేళ్లలో సీఎం జగన్ ఎంతో సహకారం
- నూతన పారిశ్రామిక వాడతో వేల మందికి ఉపాధి అవకాశం


రూ.120 కోట్ల చెక్ అందిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు(ఫైల్)

కాశీబుగ్గ: దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా ఎంతో ప్రసిద్ధిగాంచినది పలాస జీడిపప్పు. ఎక్కడివారైనా దీని రుచిచూస్తే ఆహా అనకుండా ఉండలేరు. అలాంటి జీడికి జీవం పోసింది మాత్రం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని చెప్పవచ్చు. అనంతరం ఆ పరిశ్రమను గత ఐదేళ్లుగా ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదుకున్నారు. ఇప్పటికే 20వేల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నటువంటి 500 జీడి పరిశ్రమల్లో 400 వరకు పలాస పరిసర ప్రాంతాల్లో ఉన్నవే. వీటికి నూతన పారిశ్రామికవాడ తోడైతే 70 శాతం స్థానికులకు ఉపాధి లభించి, ఇంకా కొత్తగా వేలమందికి ఉపాధి దొరుకుతుంది.

సీఎం చేతులమీదుగా శంకుస్థాపన

జీడిపప్పు అంటే మన శ్రీకాకుళం జిల్లాలో పలాస ప్రసిద్ధి. ఇక్కడ పరిశ్రమలకు బాగా డిమాండ్ ఉండడంతో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారికి విన్నవిస్తూ పట్టణంలో మరో నూతన పారిశ్రామికవాడ నిర్మించేందుకు మొదటి విడతలో 60.84 ఎకరాలు ఏపీఐఐసీ వారికి కేటాయించారు. పలాస మండలం రామకృష్ణాపురం రెవెన్యూ పరిధిలో ఉన్నటువంటి 148వ సర్వే నంబర్‌లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన పారిశ్రామిక వాడకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.12 కోట్ల నిధులు నిర్మాణ పనులకు విడుదల చేశారు.

వైఎస్సార్ హయాంలోనే తొలి పారిశ్రామిక వాడ

పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు జిల్లాలో ఉన్నటువంటి 500కు పైగా జీడి పరిశ్రమలు సక్రమంగా నడవడానికి, వాటి స్థాయి పెరగడానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తొలి అడుగులు వేశారు. ఆయన హయాంలో 2007లో పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలకు 30 ఎకరాల పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసి, ఒకేచోట వందల పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పించారు. పావలా వడ్డీకి రుణాలను అందించి పరిశ్రమల నిర్మాణానికి తోడ్పాటు అందించారు. పరిశ్రమ యజమానులు పప్పు ఎగుమతులకు జీఎస్టీ అధికమవుతుందని విన్నవించడంతో 12 శాతం ఉన్నటువంటి జీఎస్టీని 5 శాతానికి తగ్గించారు.



నూతనంగా ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక వాడ ప్రాంతం

ప్రస్తుత సీఎం జగన్ హయాంలో...

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానికంగా ఏఎంసీ పన్నులు లేకుండా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. పలాస మండల పరిధిలో నూతనంగా పారిశ్రామిక వాడను నిర్మించడానికి కొత్తగా 60 ఎకరాలు స్థలాన్ని కేటాయించారు. పనులు సైతం ప్రస్తుతం జరుగుతున్నాయి. అతి తక్కువ వడ్డీ, మహిళలకు అధిక శాతం సబ్సిడీతో సరికొత్త ఎంఎస్ఎంఈ విధానాన్ని తీసుకొచ్చారు. కరోనా సమయంలో పరిశ్రమలు అన్నిచోట్ల మూతపడగా ప్రత్యేక అనుమతిలో పలాసలో పనిచేశాయి. కార్మిక శాఖ మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు ఉన్నప్పుడు 45 రోజులు బంద్ చేశారు. కానీ ఇప్పుడు అటువంటి సమస్య లేకుండా పరిశ్రమలు సక్రమంగా నడుస్తున్నాయి. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ, పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి 400 జీడి పరిశ్రమలకు 2014 నుంచి మే 2020 వరకు రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.120 కోట్లు విడుదల చేయడంతో ప్రస్తుతం వ్యాపారులు ఆనందంగా వ్యాపారాలు సాగిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు లభించేలా వన్ డిస్టిక్ వన్ ప్రాడక్ట్‌లో భాగంగా పలాస జీడిపప్పుకు గుర్తింపును ఇచ్చారు.

సదుపాయాలు కల్పిస్తున్నారు



పలాసలో నూతన పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అన్ని రకాలుగా పూర్తి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే స్థలం గుర్తించాము కేటాయించడమే తరువాయి. దీనికి అవసరమైన రోడ్లు, కాలువలు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అందుకు ప్రభుత్వం రూ.12.60 కోట్లు మంజూరు చేసింది. ఔత్సాహికులకు యాభై సెంట్ల స్థలం కేటాయిస్తారు. మార్కెట్ ధర ప్రకారంగా రూ.28 లక్షల పైచిలుకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నాము. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నుంచి ఇన్ ప్రిన్సిపాల్ అప్రూవల్ వచ్చినందున ఇక నుంచి పనులు మొదలు పెడతామని అధికారులు తెలిపారు.

– మల్లా సురేష్‌బాబు, అధ్యక్షుడు, పలాస క్యాష్యూ మాన్యుఫ్యాక్చర్ అసోసియేషన్